విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల గురువారం 22 ఆగస్టు 2024 పేజీలు : 4 వెల : 2.00

# రాష్ట్రంలో డెంగీ డేంజర్ బెల్స్

## హాస్పిటల్స్ రోగులతో కిటకిట

**మన వార్త** రాష్ట్రంలో కొద్ది రోజులుగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. దీంతో వాతవరణంలలోని కూడా అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ వాతవరణంలోని వచ్చిన మార్పులు కారణంగా.. నగరంలో వైరల్ ఫీవరస్ తో పాటలు దోమల బెరద కూడా ఎక్కువగా ఉంటుంది. ఏ మూల చూసిన వివరీతమైన దోమలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే ఈ దోమల బెరద వలన రాష్ట్రంలో డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఎక్కడ చూసినా, డెంగ్యూ, గన్యా, మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ముఖ్యంగా పట్నం, పల్లె అని తేడా లేకుండా.. ఈ జ్వరాల బారిన పడి హాస్పిటల్స్ రోగులతో కిటకిటలాడుతున్నాయి. దీంతో కొన్ని ప్రభుత్వ ఆసుపత్రతల్లో అయితే ఏకంగా ఓపీకే సగటున 10 నుంచి 30 శాతం వరకు పెరిగినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు ప్రైవేట్ హాస్పిటల్స్ లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇకపోతే గత ఇరవై రోజులుగా ఈ జ్వారల బారిన పడుతున్న వారి సంఖ్య భారీగా పెరిగిపోతుందని తాజాగా అధికారులు తెలిపారు. ఆ వివరాళ్లోకి వెళ్తే..ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో డెంగీ డేంజర్ బెల్స్ భారీగా మారు మోగుతున్నాయి. ముఖ్యంగా గత రెండు నెలలుగా రాష్ట్రంలోని వైరల్ ఫీవర్స్, జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరరి అధికారులు తెలిపారు. ఇక ఈ వర్షాల కారణంగా కొన్నిరోజులుగా రాష్ట్రంలో పారిశుధ్యం లోపించడంతో దోమల విపరీతంగా పెరిగిపోయాయి. దీని ఫలితంగా డెంగీ, మలేరియా, గన్యా వంటి జ్వరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రధానంగా హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం వంటి జిల్లాల్లో కూడా ఈ డెంగీ కేసులు ఎక్కువగా రికార్డ్ అవుతున్నట్లు తెలంగాణ వైద్యారోగ్యశాఖ అధికారులు తాజాగా వెల్లడించారు. కాగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 4,395 డెంగీ కేసులు నమోదవ్వగా.. అందులో మూడొంతు హైదరాబాద్ నగరంలోనే ఎక్కువగా నమోదైనట్లు తెలిసింది. ఇక ఇప్పటి వరకు అనధికారికంగా ఈ కేసులు అంతకు 10 రెట్లు అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ జ్వరాల కారణంగా ప్రభుత్వ హాస్పిటల్స్ కు వస్తున్న రోగులలో గన్యా, మలేరియా, డెంగీతో పాటు జపనీస్ ఎన్‌సెఫలైటిస్ లక్షణాలు కూడా ఉంటున్నాయని వైద్యాధికారులు చెబుతున్నారు. అందుకే అనుమానిత కేసులకు రక్త నమూనాలు సేకరించి నిర్ధారిస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే పరిస్థితి చాలా దారుణంగా ఉందని,కొన్ని కుటుంబాల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది జ్వరాల బారినపడి హాస్పిటల్‌కు క్యూ కడుతున్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పడకలు సరిపోక ఓపీలోనే ట్రీట్‌మెంట్ చేసి పంపిస్తున్నమని అధికారులు వెల్లడించారు. ఈ డెంగ్యూ జ్వరాలు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయి కాబట్టి దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తినవద్దని అంటున్నారు. దీంతో పాటు జ్వరం, విపరీతమైన దగ్గు, తుమ్ములు, ఆయాసం వంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు.




## ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసిన డాక్టర్స్ బృందం...

### సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని ఈటెల హామీ



**మన వార్త** కలకత్తా డాక్టర్ ఘటనపై పార్లమెంట్‌లో మీ వాయిస్ వినిపించి న్యాయం జరిగేలా చూడాలని, డాక్టర్స్ మీద దాడులు జరగకుండా కఠిన చట్టాలు అమలు చేసేలా మీ వంతు ప్రయత్నం చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ను మేడ్చల్ డాక్టర్స్ బృందం కోరారు. ఈటెల నివాసంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మేడ్చల్ డాక్టర్స్ బృందం ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కలకత్తా డాక్టర్ ఘటన వెనుక ఉన్న కారణాలు బయటకు రాకుండా చేస్తున్నట్లు అనిపిస్తోందని, దీనిపై పార్లమెంట్‌లో మీ వాయిస్ వినిపించి, న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అలాగే డాక్టర్స్ మీద దాడులు ఆపేలా చూడాలని, దాడులు జరగకుండా, హాస్పిటల్‌లో సెక్యూరిటీ పెంచేలా కఠిన చట్టాలు తీసుకొని రావాలని, వాటిని అన్ని రాష్ట్రాలు అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావడానికి మీవంతు ప్రయత్నం చేయాలని డాక్టర్స్ ఈటెలతో విన్నవించుకున్నారు. అంతేగాక కలకత్తా ఘటన తరువాత మహిళా డాక్టర్స్‌లో ఒక విధమైన భయం మొదలైందని, దీనిని పోగొట్టాల్సిన బాధ్యత మనందరిమీద ఉందని తెలిపారు. హాస్పిటల్ మీద డాక్టర్స్ మీద దాడి జరిగితే అంతిమంగా నష్టం జరిగేది పేదరోగులకు మాత్రమేనని, మీలాంటి నాయకులు ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలని డాక్టర్స్ బృందం సూచించారు. మహిళలుగా మేము కూడా 36 గంటల పాటు డ్యూటీ చేస్తున్నామని, అయినా హాస్పిటల్లో సరైన టాయిలెట్స్, విశ్రాంతి తీసుకునే సదుపాయాలు, రక్షణ లేవని మహిళా డాక్టర్స్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. కలకత్తా ఘటన తీవ్రంగా కలిచివేసిందని, ఈ ఘటనపై దేశమంతా ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పేదలకు ప్రభుత్వ ఆసుపత్రులే దిక్కని చెబుతూ.. సమాజంలో ఉన్న ఆందోళనలకు రాజకీయ నాయకులు ఫెయిల్ అవ్వడమే కారణమని స్పష్టం చేశారు. ఇక మీ సమస్యలు అన్నింటిపై నాకు సంపూర్ణ అవగాహన ఉందని తెలుపుతూ.. ఖచ్చితంగా వాటిని తీర్చడానికి నా వంతు కృషి చేస్తానని ఈటెల హామీ ఇచ్చారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## పోలీస్ శాఖ సమస్యలు పరిష్కరించమని డిప్యూటీ సీఎం కు

### బీఆర్ఎస్ కీలక నేత లేఖ...



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. పోలీస్ శాఖలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని.తక్షణమే వాటిని పరిష్కరించాలని బుధవారం రాసిన లేఖలో హరీష్ రావు పేర్కొన్నారు. లీవ్ బెనిఫిట్స్ నిధులు కొన్ని జిల్లాలకు ఇచ్చి మరికొన్ని జిల్లాలకు ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. గత ఎనిమిది నెలలుగా లీవ్ బెనిఫిట్స్ పెండింగ్‌లో పెట్టారని గుర్తుచేశారు. పెట్రోల్, డీజిల్ బిల్లుల కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తక్షణమే పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు డెంగీ, మలేరియా, గన్యా వంటి విషజ్వరాల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగీ జ్వరాల బారిన పడి 24 గంటల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం.. ప్రభుత్వ నిర్లక్ష్యం, రాష్ట్ర ప్రజలకు శాపంగా మారుతుందన్నారు. ఇలాంటి పరిస్థితులు వస్తాయని ముందే ప్రభుత్వాన్ని హెచ్చరించామని, నిధులు విడుదల చేసి పారిశుధ్య నిర్వహణ కొనసాగించాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాబోయే దంపతులు కన్నుమూత...




**మన వార్త** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో కాబోయే దంపతులు కన్నుమూశారు. అశ్వాపురం మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన తాటి ప్రసాద్ (25) ములకలపల్లి మండలం కమలాపురం గ్రామానికి చెందిన పత్రి నాగమణి (25) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇరు వర్గాల పెద్దలకు విషయం చెప్పడంతో వారు కూడా పెండ్లికి అంగీకరించి నిశ్చితార్థం కూడా జరిపించారు. ఈ క్రమంలో సోమవారం ప్రసాద్? తన అత్తగారి ఊరైన కమలాపురంలో కాబోయే అత్తమామల పొలంలో వ్యవసాయ పనులు చేసేందుకు సొంత ట్రాక్టర్ ను తీసుకుని వెళ్లాడు. పని అయిపోయాక రాత్రి వేళ నాగమణిని ట్రాక్టర్ పై కూర్చోబెట్టుకుని తుమ్మలచెరువుకు వస్తున్నాడు. ములకలపల్లి మండలంలోని వీకే రామవరం దగ్గర గతుకుల రోడ్డు ఉండడంతో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కనున్న పొలంలో బోల్తా పడింది. దీంతో ప్రసాద్, నాగమణి అక్కడికక్కడే చనిపోయారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వాటర్ బోర్డ్ కార్యాలయంలో

## అవినీతి అధికారులు




**మన వార్త** హైదరాబాద్ నగర శివారు మణికొండలోని వాటర్ బోర్డు కార్యాలయంలో లంచం బాగోతం బయటపడింది. మణికొండ వాటర్ బోర్డు కార్యాలయంలో మేనేజర్?గా పనిచేస్తున్న స్ఫూర్తి రెడ్డి రూ.30,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు. మణికొండ మునిసిపాలిటీ నిక్నాపూర్?లో రెండు కొత్త కనెక్షన్ల కోసం వాటర్ బోర్డు అధికారులు రూ.50 వేలు అమౌంట్ డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పక్కా ప్లాన్ ప్రకారం.. వాటర్ బోర్డ్ కార్యాలయంలో అవినీతి అధికారులు రూ.30000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇటీవల.. ప్రభుత్వ కొలువుల్లో ఉన్న మహిళలు లంచాలు తీసుకుంటూ దొరికిపోతున్న ఘటనలు చాలానే వెలుగుచూశాయి.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, ఆగష్టు 21 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** అనారోగ్య బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందించినట్లు మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని సత్వార్ గ్రామానికి చెందిన చిట్టేపు చంద్రకాంత్, తండ్రి చిట్టేపు సంజీవరెడ్డి, పస్థాపూర్ గ్రామానికి చెందిన గుజేరి రాములు, తండ్రి మానయ్య లు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరారు. చికిత్సలకు అయిన ఖర్చులు వారి శక్తికి మించి కావడంతో, బాధితులు ముఖ్యమంత్రి సహాయనిది కొరకు సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డిని, సీనియర్ నాయకులు ఉ జ్వల్ రెడ్డిని కలిశారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో బాధితుడు చిట్టేపు చంద్రకాంత్ కు 40 వేల రూపాయలు, గుజేరీ రాములు కు 50 వేల రూపాయల సిఎం సహాయనిధి చెక్కులను మంజూరు చేయించారు. అట్టి చెక్కులను బుధవారం ఉజ్వల్ రెడ్డి బాధిత కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, శుక్లవర్ధన్ రెడ్డి, యువజన నాయకులు అశ్విన్ పటేల్, నరసింహ యాదవ్, నాగిరెడ్డి, రాజ్ కుమార్, నాసేర్, తదితరులు ఉన్నారు.

## ప్రమాదపు అంచున ప్రయాణం...



**-ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా...**
**-వాహనదారుల అవస్థలు వర్ణాతీతం...**

**హసన్ పర్తి ఆగస్టు21(మనవార్తప్రతినిధికోడెపాకశ్రీకాంత్):** హనుమకొండ పట్టణానికి కూతవేటు దూరంలో ముఖ్య రహదారిపై ప్రమాదపు అంచున ప్రయాణం నెలకొంది. కరీంనగర్ నుండి వరంగల్ వైపు వచ్చే రోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు వాహనాలు వెళుతుంటాయి. ఇలాంటి సందర్భంలో వాహనదారులు హెల్మెట్ లేకపోయినా, సంబంధిత పత్రాలు లేకపోయినా ఫైన్ రూపంలో ప్రభుత్వం డబ్బులు వసూలు చేస్తున్న సందర్భంలో వాహనదాలకు కనీసం అధ్వానంగా మారిన రోడ్డు గురించి పట్టించుకునే నాధుడే లేడని వాహనదారులు వాపోతున్నారు. ప్రస్తుతం రోడ్డు పనులు నడుస్తున్న సందర్భంలో కొన్ని ప్రదేశాలలో ముఖ్యంగా కెనాల్పై ఏర్పాటుచేసిన పురాతన వంతెనలపై ఇరువైపులా సేఫ్టీ ధ్వంసం అవడంతో నిత్యం ఇటువైపుగా ప్రయాణించే వాహనదారులు ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా అని,కనీస జాగ్రత్తలు తీసుకోలేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి వాహనదారుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## ప్రశాంతంగా మాలల నిరసన ర్యాలీ



**జహీరాబాద్, ఆగష్టు 21 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** ఎస్సి వర్గీకరణ కు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా జహీరాబాద్ నియోజక వర్గ కేంద్రంలో మాల, మాల అనుబంధ సామాజిక కులాల నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. మాల మహానాడు అధ్యక్షులు దీపక్ ఆకాష్, ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు బాలరాజు, జిల్లా నాయకులు రాములు నాయకత్వంలో కొనసాగిన ర్యాలీ లో పలు పాఠశాలలకు, వ్యాపార సంస్థలకు వెళ్లి ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా బందు పాటించి మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం జాతీయ రహదారి పై ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవ హారంగా ఏర్పడి రాస్తారోకో నిర్వహించారు. ఎస్సి వర్గీకరణను వెంటనే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వానికి, సుప్రీం కోర్టుకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని యువ విద్యావంతులు, తదితరులు పాల్గొన్నారు.

## C.M.R.F చెక్కుల పంపిణీ



**-పలువురు కాంగ్రెస్ పార్టీ లొ చేరికలు.**

**గంభీరావుపేట ,ఆగస్టు 21మన వార్త ప్రతినిధి**

లింన్నపేట గ్రామానికి చెందిన పండుగ నర్సయ్య ముఖ్యమంత్రి నిధుల నుండి 40 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యుండి హమీద్ అంద చేశారు,ఎల్లారెడ్డిపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దమ్మాట నర్సయ్య సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు,ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల వారి కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి చుపెడుతు,గత ప్రభుత్వం కేవలం 3లక్షల వరకే ఆరోగ్యశ్రీని పరిమితం చేశారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గౌరవనీయులు రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండడం కోసం మూడు నుండి పది లక్షల వరకు ఆరోగ్యశ్రీని పెంచారు, అంతేకాకుండా గతంలో లేనటువంటి 160 కొత్త రోగాలను ఆరోగ్యశ్రీలో చేర్చడం జరిగింది మరియు నిరుపేదలకు ప్రైవేటు హాస్పిటల్ లో రోగాలకు ఖర్చులు అయినప్పటికీ మన ప్రియతమ నాయకులు మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారు వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి పేదల పెన్నిధి కెకె మహేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రోగులకు ఆర్థిక బలోపేతానికి ముఖ్యమంత్రి ద్వారా సీఎంఆర్ఎఫ్ ను ఇప్పించడం జరిగింది ఇ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అండగా ఉంటుందన్నారు కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని గ్రామ ప్రజలను హమీద్ కోరారు.

## మండల కేంద్రంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా



**గంభీరావుపేట్ ఆగస్టు 21 మన వార్త ప్రతినిధి**

సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ దేశవ్యాప్త భారత్ బంద్ పిలుపు మేరకు రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం కేంద్రంలో వివిధ వ్యాపార వాణిజ్య విద్య సంస్థలను మూసి వేయడం జరిగింది ఇట్టి బందులో వ్యాపార వాణిజ వర్గాల వారు మరియు విద్యా సంస్థల అధినేతలు మాకు సహకరించడం జరిగింది వారికి ప్రత్యేక జై భీములు ధన్యవాదాలు మొన్న ఏదైతే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ వివిధ రాష్ట్రాలు చేసుకోవచ్చని ఇచ్చిన నిర్ణయాన్ని నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పూన సమీక్షించాలని అదేవిధంగా పరోక్షంగా అట్టి తీర్పు రావడానికి కృషిచేసిన దేశాన్ని పరిపాలిస్తున్న మోడీ పాలనను ఎక్కడికక్కడ నిలదీస్తామని అన్నదమ్ముల మధ్య చిచ్చు పెట్టడానికి నీవు ఎవరని ప్రశ్నిస్తా ఉన్నాం మాల మాదిగలు రాజ్యాధికారం వైపు రాకుండా ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు కట్టినగోరి విధంగా త్వరలో మోడీ బిజెపి పార్టీ కూడా అదే గతి పడుతుందని హెచ్చరికతో వర్గీకరణ రద్దు అయ్యేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలియడం జరిగింది జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదండి స్వామి మల్యాల రాజవీర్ నల్ల రాజ్ కుమార్ బండ రమేష్ ఏడబోయిన రాజు మండల అధ్యక్షులు లక్కం బాబు భార ధనరాజ్ జేల్లా బూదయ్య దోసల ఉపేంద్ర ఎగదండి రవి బండ విష్ణు దోసల వికాస్ బాబు భోగన్న గారి రాజనర్స్ దోసల శంకర్ తోడేటి సుదర్శన్ నాగరాజు బాలయ్య చెరుపల్లి సతీష్ ప్రభాకర్ బండ రాజు జీడి రమేష్ దోసల రామచంద్రం దాసరి చంద్రం ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

## గిరిజన బాలుర వసతి గృహాన్ని ప్రారంభించిన కలెక్టర్



**హనుమకొండ ఆగస్టు21(మనవార్తప్రతినిధికోడెపాకశ్రీకాంత్) :** బుధవారం హనుమకొండ అశోక్ కాలనీలో నిర్మించిన గిరిజన కళాశాల బాలుర వసతి గృహాన్ని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యత కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ వసతి గృహంలో 250 మంది బాలురకు వసతి కల్పించబడినది. ఈ వసతి గృహ నిర్మాణ వ్యయం రూపాయలు 2.15 కోట్ల రూపా యలు. ఈ వసతి గృహంతో కలిపి హ నుమకొండ లో 6 గిరిజన వసతి గృహాలు బాలురకు 4 బాలికలకు 2 ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమలత, స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో జన్మించిన గద్వాల చిన్నారికి జీవితకాల
## ఉచిత పాస్ ప్రకటించిన టీజీ ఎస్ ఆర్ టి సి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి )**

రాఖీ పౌర్ణమి నాడు గద్వాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో జన్మించిన చిన్నారికి జీవిత కాలంపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించేలా బస్‌పాస్‌ను అందిస్తున్నట్లు టీజీ ఎస్ ఆర్ టి సి ఎండీ వీసీ సజ్జనార్ ప్రకటించారు. టీజీ ఎస్ ఆర్ టి సి బస్సులు, బస్టేషన్లలో పుట్టిన పిల్లలకు జీవితకాల ఉచిత పాస్ ఇవ్వాలనేది సంస్థ పాలసీ అన్నారు. ప్రసవం చేసిన స్టాఫ్ నర్సు అలివేలు మంగమ్మ ఏడాది పాటు డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చని చెప్పారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు



**శంకరపట్నం,ఆగస్టు 21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో బుధవారం రోజున ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సామూహిక వనభోజనాలకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దలు వనదేవతలకు పూజలు నిర్వహించారు,వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,వనదేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ముదిరాజ్ కులస్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళ్లిన మధ్యాహ్న భోజన కార్మికులు..



**వేములవాడ, ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు తమ డిమాండ్ల సాధనకై ఈరోజు చలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్ర సిఐటి యు పిలుపులో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఈ జిల్లా నుంచి వెళ్లడం జరిగింది. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికుల విషయంలో వారి పెండింగ్ బిల్లుల విషయంలో, వారి వేతనాల విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్న సందర్భంలో ఈ ప్రభుత్వ చర్యను ఎండగట్టే తందుకు, ఈ ప్రభుత్వం మెడల్ వంచి తమ హక్కులు సాధించుకునేందుకు హైదరాబాదులో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి పోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, మరియు మధ్యాహ్న భోజన కార్మికులు బాలమణి, కవిత, బాబాయ్, గంగయ్య, నరసవ్వ, దేవయ్య, లచ్చవ్వ, దేవవా తదితరులు పాల్గొన్నారు.

## మహారాజ్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట



**హన్మకొండ ఆగస్టు 21(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** సంత్ శ్రీ రమేష్ గిరిజీ మహారాజ్ భోళగిరిజి ఆశ్రమం జూనాఅకాడ చేతుల మీదుగా సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగింది. హనుమకొండ జిల్లా 56 డివిజన్ 11 కాలనీలా గోర్ బంజారాలు ఐక్యంగా కలిసి శ్రీ సాయి నగర్ కాలనీలో సేవాలాల్ మహారాజ్ ప్రాంగణంలో జరుగుతున్నటువంటి తీజ్ ఉత్సవంలో భాగంగా 8వ రోజున సేవాలాల్ మహారాజ్ విగ్రహా శంకుస్థాపన, విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 11 కాలనీలా బంజారా ఆడపడుచులు ఉద్యోగస్తులు మేధావులు విద్యార్థులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రాణ ప్రతిష్ట చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతి గౌరవ పెద్దలు మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్ లాల్ 56 డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ ప్రొఫెసర్ హనుమంతు లంబాడ లైవ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ సేవాలాల్ బంజారా సంక్షేమ సంఘం కమిటీ చైర్మన్ పోరిక అనుసూర్య కమిటీ సభ్యులు హేమానాయక్ దేవ్ సింగ్ మాలోత్ బోజ్యా నాయక్ కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్ లీడర్ రాజునాయక్, గుగులోత్ బద్రు నాయాక్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ, ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ లక్ష్మీదేవి, విశ్వక్సేన, ఆంజనేయ నూతన ఉపాలయాల, ద్వారపాలక, రాజగోపుర శిఖర మరియు విమాన వెంకటేశ్వర స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆలయఅర్చకులుమంగళవాయిద్యాలు,బాజాభజంత్రీలు,పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు,ప్రభుత్వ విప్ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ఆగస్టు 21( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30వ వార్డులో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు స్థానిక కౌన్సిలర్ లావణ్య తో కలసి ప్రారంభించారు. మున్సిపల్ పాలకమండలి ఏర్పడ్డ తరువాత జమ్మికుంట అభివృద్ధి కోసం అనేక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసినట్లు చైర్మెన్ రాజేశ్వర రావు తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30 వ వార్డు లో సీసీ రోడ్డు పనులను చేపట్టినట్లు తెలిపారు. అదేవిదంగా సీజనల్ వ్యాధుల బారినడకుండా ఇంటి పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మద్ది లావణ్య సంపత్, వార్డు ప్రజలకు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి



**మహమ్మదాబాద్,ఆగస్టు 21( మన వార్త ప్రతినిధి):**విద్యుత్ షాక్ తగిలి పాడి ఆవుమృతి చెందిన ఘటన మహమ్మదాబాద్ మండలంలో బుధవారం చోటు చేసుకుంది వివరాల్లోకెళితే మహమ్మదాబాద్ మండలం చౌదర్ పల్లి గ్రామ పంచాయతీ లోని గుంగ్యానాయక్ తండా కి చెందిన బీమ్లా తన వ్యవసాయ పొలం దగ్గర బుధవారం నాడు ఉదయం తన పాడి ఆవుకు పాలు తీసిన తర్వాత మేతకు వదలగా మేత మేస్తూ పక్కనే ఉన్న పొలంలోని బోరు మోటర్ స్టార్టర్ దగ్గర వైరుకు తగిలి షాక్ కొట్టడంతో అక్కడికక్కడే కిందపడి చనిపోయిందని బాధిత రైతుతెలిపాడు. తన ఆవు పాలను అమ్మి కుటుంబాన్ని పోషించుకుంటున్నానని బాధిత రైతు తెలిపాడు. పాడిఆవు మృతి చెందదంతో రైతు దిక్కు తోచని స్థితిలో పడ్డాడు సుమారు 85 వేల విలువచేసే పాడి ఆవు చనిపోవడంతో ప్రభుత్వపరంగాతమను ఆదుకోవాలని రైతు గ్రామస్తులు కోరారు.

## భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోనాలు..



**జమ్మికుంట, ఆగస్టు 21( మన వార్త ప్రతినిధి):**
పాపయ్యపల్లి గ్రామంలో శ్రావణమాసంలో భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలను మహిళలు సమర్పించారు. జమ్మికుంట మండలం పాపయ్యపల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా పోచమ్మ తల్లి బోనాలను గ్రామస్తుడు అంగరంగ వైభవంగా నిర్వహించారు పాపయ్యపల్లి గ్రామంలో శ్రావణమాసంలో ఐదు సంవత్సరాలకు ఒక్కసారి పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహిస్తుంటారు శ్రావణ మాసంలో మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఒక్క పొద్దులు ఉంటూ పోచమ్మ తల్లి బోనాలను నిర్వహిస్తూ ఉంటారు గ్రామంలోని గొడ్డు గోదా బాగుండి, పాడి పంట మంచిగా పొండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లి బోనాలను నేర్పిస్తారు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హత గల రైతులందరికీ రుణమాఫీ అవుతుంది



**–మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు: గోపగోని బసవయ్య గౌడ్**

**శంకరపట్నం,ఆగస్టు 21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
అర్హత గల రైతులందరికీ రుణమాఫీ అవుతుందని శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడో విడత రైతు రుణమాఫీ పథకం కింద పలువురికి శుక్రవారం నుంచి నిధులు జమవుతున్నాయని, పంద్రాగస్టు నాడు సీఎం రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా వైరాసభలో మూడో విడత రుణమాఫీని ప్రారంభించిన విషయం గుర్తు చేశారు. రూ. 2లక్షల లోపు రుణం ఉన్న రైతుల అకౌంట్లలో డబ్బులు పడుతున్నాయని, రూ. 2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉంటే. అదనపు మొత్తాన్ని చెల్లించాకే రుణమాఫీ అమలు చేయాలని గవర్నమెంట్ తొలుత నిర్దేశించిందని ఇందుకు సంబంధించి తాజా మార్గదర్శకాలు ఇంకా రావాల్సి ఉందని ఎట్టకేలకు అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ అవుతుందని తెలిపారు. బి,ఆర్,ఎస్ మరియు బిజెపి నేతలు అసత్య ప్రచారలతో రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. మాటకు కట్టుబడి అమలు చేస్తున్న పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం చూసి విపక్షాలు తమ రాజకీయ మనుగడ తాపత్రయ పడుతుందని విమర్శించారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన అనిల్ రెడ్డి



**గజ్వేల్ ఆగస్టు 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం సీతారాంపల్లి తాండ గ్రామంలో అకస్మాత్తుగా మరణించిన బానోతు ఆంజనేయులు కుటుంబాన్ని బుదవారం పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన సిద్ధిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి చెట్టిపల్లి అనిల్ రెడ్డి..వారి వెంట యువజన కాంగ్రెస్ నాయకులు సల్మాన్ ,పిట్ల రాజు ,గోపాల్, సాయికుమార్ ,సురేష్ ,సుధాకర్ ,వినోద్ ,నవీన్ ,కుమార్ తదితరులు ఉన్నారు

## లస్మక్కపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం...



**వీణవంక,ఆగస్టు 21( మన వార్త ప్రతినిధి):**
మానవసేవే–మాధవసేవ అని నమ్మి,ప్రజలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరెక్కడా దొరకదని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన మద్దుల ప్రశాంత్ పటేల్ అన్నారు. వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామములో ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఆదిత్య హాస్పిటల్ సహకారంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల గ్రామాల్లో వస్తున్న సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ,గ్రామంలోని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించారు. ప్రజల ఆరోగ్య రీత్యా గ్రామాల్లో విశేష సేవలందిస్తున్న ఆదిత్య హాస్పిటల్ వైద్య బృందానికి,ప్రజల గురించి అలోచించి ప్రజలకు అవసరం అయ్యే వైద్యాన్ని ఉచితంగా అందించిన ప్రశాంత్ పటేల్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆకుల శ్రీనివాస్,వి కార్తీక్ రెడ్డి,విజేత రెడ్డి,పి. సుందరి,మాజీ సర్పంచ్ దాసరపు లక్ష్మణ్,కల్వల శంకర్ రెడ్డి. మొండయ్య దాసరపు ఇసాక్,శ్రీను,రమేష్,మురళి,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రుణమాఫీ పై రైతులు ఆందోళన చెందవద్దు..



**–2 లక్షల వరకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది.**

**జమ్మికుంట, ఆగస్టు 21( మన వార్త ప్రతినిధి):**
సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీలో ఆలస్యం జరిగిన రైతులకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఇప్పటికే విడతల వారీగా వారి ఖాతాలో డబ్బులు జమ చేశామని,మరల రెట్కతులు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఇచ్చేలా తమ ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారనీ అన్నారు. కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని,దీన్ని రైతులు గమనించాలని కోరారు. గత పదేళ్లలో రైతులు రుణమాఫీ పేరిట ఆగం అయ్యారని,ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులకు న్యాయం చేస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు,గత ప్రభుత్వం లాగా లక్ష రుణమాఫీకి ఐదేండ్ల సమయం తీసుకోలేదని,అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఇచ్చిన మాట తప్పకుండా రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రుణమాఫీ కానీ రైతులు అందోళన చెందవద్దని సంభందిత క్లస్టర్ వ్యవసాయశాఖ అధికారుల దగ్గరకు వెళ్లి పత్రాలను ఇస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని తెలిపారు.

## టియుడబ్ల్యూజెయు అధ్యక్షుడిని సన్మానించిన జర్నలిస్టులు...



**జహీరాబాద్, ఆగష్టు 22 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):**
జహీరాబాద్ ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన సయ్యద్ జమీరుద్దీన్ ను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ జర్నలిస్టుల కాలనీలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ కరీం పాల్గొని మాట్లాడుతూ, జహీరాబాద్ లో ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్ష పదవిని ప్రకటించడం హర్షణీయమని, జహీరాబాద్ లో విలేకరులకు ఉన్న సమస్యలపై పోరాటం చేసి ఎన్నో ఫలితాలు సాధించిన ఘనత యూనియన్ కు ఉన్నదన్నారు. జహీరాబాద్ ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ప్రకటించడం సంతోషకరమని, నాకు ఇచ్చిన బాధ్యతతో, విలేకరుల పట్ల ఉన్న సమస్యలపై నిస్వార్థంగా పరిష్కారం వైపు పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ షేక్ అయ్యూబ్ అడ్వకేట్, గౌసొద్దిన్, నిజాం, సుజావుద్దీన్, వసింగొరీ, అల్లావుద్దీన్, సలీం, రియాజ్, సలావుద్దీన్, రోషన్, నయిం, నవీద్, మహా రుద్రయ్య స్వామి, మహేష్, ముబీన్ , తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంలో ఘనంగా రాఖి పండుగ వేడుకలు



**గజ్వేల్ ఆగస్టు 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుదవారం బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు గజ్వేల్ పట్టణ బీజేపీ పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కుంకుమ రాణి బిజెపినాయకులకు కార్యకర్తలకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి రాఖి పండుగ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కుంకుమ రాణి మాట్లాడుతూ మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ రాఖీ పండుగ అని అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు అనుబంధానికి ప్రతిరూపం రాఖీ పండుగని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపిన

### అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు...



**–ఆది శ్రీనివాస్‌కు ఎప్పటిలాగే రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన తోట లహరి**

**వేములవాడ ఆగస్టు 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
హైదారాబాద్ సచివాలయంలో ప్రజాభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాజీవ్ గాంధీ గ జయంతి వేడుకలలో పాల్గొని అనంతరం వేములవాడకు విచ్చేసిన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్కు ఎప్పటిలాగే రాఖీ కట్టి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు, అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజా ఆశీర్వదంతో పాటు దైవ అనుగ్రహంతో ఆది శ్రీనన్న మరింత ఉన్నత పదవులు పొందాలని శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామిని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని ఆమె అన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాస్తారోకో...



**చిల్కానగర్, (ఆగష్టు 21, మన వార్త)**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఖండిస్తూ,హో భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ లో మాల సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకుతో కులాల మద్య చిచ్చు పెట్టి బిజేపి రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. రిజర్వేషన్ల వర్గీకరణ, క్రీమిలేయర్ అంటూ రిజర్వేషన్లు ఎత్తేసే కుట్రకు తెరలేపిందని ఆరోపించారు. రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలనుకుంటే ఆర్టికల్ 341 సవరించి పార్లమెంటులో బిల్లు పెట్టాలి. రాష్ట్రాలకు అధికారాన్ని ఇస్తే పాలకులు తమకు అనుకూల కులాలకు పట్టం కట్టి మిగిలిన కులాలను అణిచివేసే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి తక్షణమే సుప్రీం కోర్టు తమ తీర్పును పున:సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో హైదరాబాదును అష్ట దిగ్బంధం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

# గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్ట్



**హన్మకొండ ,ఆగస్ట 21(మనవార్తప్రతినిధికోడెపాక (శ్రీకాంత్):** కె యు సీ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతగట్టు క్యాంపు కెనాల్ వద్ద నిన్న రాత్రి 07:00గంటలకు కె యు ఎస్ సై రవీందర్ అతని సిబ్బంది తో కలిసి పెట్రోలింగ్ చేస్తున్న సమయం లో ఒక యువకుడు అనుమానస్పదంగా కన్పించడంతో అతడిని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద సుమారు 4.6 కెజి ల గంజాయి లభించింది. బహిరంగ మార్కెట్ లో ఈ గంజాయి విలువ 1,16000/- రూపాయలు వరకు ఉంటుంది. అతని పేరు వివరాలు అడుగగా అతని పేరు కాసాల మణికంఠ అని జగిత్యాల అని తెలిసింది.ఇట్టి గంజాయిని అతని స్నేహితుడైనా మారంపల్లి జాక్ జగిత్యాల అను ఇద్దరు కలిసి భద్రాచలం వెళ్లి అక్కడ నుండి కొనుక్కుని వచ్చినట్టుగా తెలిపాడు.వెంటనే అతడిని కె యు పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.ఈ సందర్బంగా కెయుసి ఇన్స్పెక్టర్ సంజీవ్ మాట్లాడుతూ ప్రస్తుతం గంజాయి మీద ఉక్కు పాదం మోపడం కోసం దానిని నివారించడం కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా గౌరవనీయులైన రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను నిర్మూలించడమే లక్ష్యం గా పోలీస్ వ్యవస్థ అహర్నిశలు కష్టపడుతుందని యువత చెడు మార్గం వైపు వెళ్ళకూడదని ఆయన పేర్కొన్నారు.

# గంజాయిని పట్టుకున్న పోలీసులు...



**-247 పాకెట్లలో 508,650 కేజీల, రూ.1,77,99,600/- గంజాయి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 21( మన వార్త ప్రతినిధి)**
దమ్మపేట పోలీస్ స్టేషన్ విశ్వసనీయ సమాచారం మేరకు దమ్మపేట ఎస్సై సాయికిషోర్ రెడ్డి మరియు సీసిఎస్ అధికారులు మరియు సిబ్బంది మధ్యాహ్నం 12 గంటల సమయంలో అచ్యుతాపురం క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించి ఎం.హెచ్ 04 కేయూ 4949 అను నంబరు గల లారీని ఆపి తనిఖీ చేయడం జరిగింది. లారీ క్రింది భాగంలో నిషేధిత గంజాయిని అమర్చి, పైన కెమికల్ లోడ్ లాగా కనిపించే విధంగా చేసి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. 247 పాకెట్లలో 508,650 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఒరిస్సా నుండి కొనుగోలు చేసి మహారాష్ట్రలోని నాసిక్ కి సరఫరా చేయడానికి ప్రయత్నిస్తుండగా వీరిని పోలీసులు పట్టుకోవడం జరిగింది.దీని విలువ సుమారుగా రూ.1,77,99,600/-(ఒక కోటి డెబ్బై ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల రూపాయలు) ఉంటుంది.నిక్నాం కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం అల్యూమినియం హైడ్రోక్సిడ్ 280 బస్తాలు మరియు ఆంటీమోనీ ట్రయాక్సిడ్ 80 బస్తాలను పూణేకి చెందిన హీరా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చేరవేయాల్సి ఉంది. వీటి క్రింది భాగంలో ముద్దాయిలు ఎవరికీ అనుమానం కలుగకుండా 20 బస్తాలలో 247 పాకెట్ల గంజాయిని దాచి ఉంచి వాటిని నాసిక్ ప్రాంతానికి అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నించారు.

# అందుబాటులో అన్ని వైద్య సేవలు..



**బోయినపల్లి, ఆగస్టు 21, ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
ప్రజలందరికీ అందుబాటులో అన్ని వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. బోయినపల్లి మండలం కోరెం గ్రామంలోహా రూ. 20 లక్షలతోహా హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి చొప్పదండి ఎమ్మెల్యే బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే నూతనంగా ఆసుపత్రులకు భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. ప్రభుత్వ వైద్య దవాఖానల్లో అన్ని సేవలు కొనసాగుతున్నాయని, ప్రజలు వినియోగించు కోవాలని సూచించారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్ రావు, డీఎంహెచ్ఓ వసంతరావు, పంచాయతీరాజ్ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ అందజేసిన జమ్మికుంట సీఐ...



**జమ్మికుంట, ఆగస్టు 21( మన వార్త ప్రతినిధి):** పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితురాలికి అప్పగించిన పట్టణ సీఐ రవి. వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంనికి చెందిన గొల్లె రేఖ సుమారు వారం రోజుల క్రితం తనకు సంబంధించిన ఐ క్యూ వోడల్ సెల్ ఫోన్ ను పోగొట్టుకోగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఫోను ను కనిపెట్టి బాధితరాలికి అందించిన పట్టణ సీఐ వరగంటి రవి. తను పోగొట్టుకున్న ఫోన్ ను తిరిగి తనకు అప్పగించిన సీఐ రవి కి బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.

# హసన్ పర్తి చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

హసన్ పర్తి ఆగస్టు21(మనవార్తప్రతినిధి కోడెపాక (శ్రీకాంత్) :హసన్ పర్తి మండల కేంద్రంలోని పెద్ద చెరువులో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభించింది.మృతుని వయసు సుమారు 50 సంవత్సరాలు ఉంటుందని,మృతునికి బట్టతల,తెలుపు గడ్డం ఉంది.సుమారు రెండు రోజుల క్రితం పడి చనిపోయి శరీరం ఉబ్బి ఉన్నది, నాలుక బయటికి వచ్చి, కళ్ళు బయటికి ఉబ్బి ఉన్నవి.మృతుని శరీరంపై ఫుల్ తెలుపు రంగు బనియన్, రెడ్ పట్టి కట్ డ్రాయర్, దాని పైన ముదురు ఆకుపచ్చ రంగు లేత ఆరెంజ్ కలర్ లైన్లు కల ఫుల్ రాయల్ డ్రాయర్, దానిపైన నలుపు కలర్ షార్ట్ కుడివైపు చినిగి ఉంది. ముఖానికి లేత ఆరెంజ్ కలర్ దస్తి మాస్క్ వలె కట్టబడి ఉంది.ఆచూకీ తెలిసినవారు హసన్ పర్తి ఇన్స్పెక్టర్ మొబైల్ నెంబర్ 8712685124,ఎస్సై హసన్ పర్తి 8712685097,పోలీస్ స్టేషన్ హసన్ పర్తి 8712685015 మొబైల్ నెంబర్ లకు ఫోన్ చేయగలరని సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు.

# వేములవాడలో పూర్తిస్థాయి గైనకాలజిస్ట్ డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని బిజెపి శ్రేణుల వినతి..



**వేములవాడ ఆగస్టు 21 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ ఏరియా ఆసుపత్రిలో గత కొంత కాలంగా గైనకాలజీ డాక్టర్ లేకపోవడం వల్ల పేద మధ్యతరగతి గర్భిణీ స్త్రీల ప్రసవాలు చేయకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్న విషయం పట్ల బుధవారం వేములవాడ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక దవాఖాన సూరెండెంట్ పెంచలయ్యకి పూర్తి స్థాయి గైనకాలజిస్టు డాక్టర్ ను నియమించి ఇరవై నాలుగు గంటలూ వైద్య సేవాలు అందించాలని వినతి పత్రం అందించారు. గతంలో కాయ కల్ప లాంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అవార్డులందుకున్న దవాఖాన నేడు నిద్రావస్థలో ఉంది గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణం చేసిన వేములవాడ వందపడకల ఆసుపత్రిలో కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ సంజయ్ సురక్ష పేరుతో గతంలో దాదాపుగా 60 లక్షల రూపాయల అక్వేప్మెంట్స్ అందించడం జరిగింది. కానీ గత నాలుగునెలలకు పైగా గైనకాలజీ డాక్టర్ పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవడం వల్ల ఆసుపత్రిని నమ్ముకున్న గర్భిణీ స్త్రీలు అయోమయానికి గురై ఆందోళన చెందుతున్నారు గనుక ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేములవాడ వంధపడకల ఏరియా ఆసుపత్రిలో పూర్తి స్థాయి గైనకాలజిస్టు డాక్టర్ నీ వైద్య సిబ్బందిని నియమించి ఇరవై నాలుగు గంటలు స్కానింగా మరియు ఎక్స్ రే తో కూడిన మెరుగైన వైద్య సేవలు అందించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, పినింటి హనుమండ్లు, వివేక్ రెడ్డి,నేరేళ్ళ సాయి,మైలారం శ్రీనివాస్, నాగుల మొక్షిత్, మేరుగు లక్ష్మన్,నామాల శేఖర్,బిళ్ళ కృష్ణ, సగ్గు రాహుల్, రేగుల శ్రీకాంత్, కొరెపు వెంకటేష్,నేరేళ్ళ కిరణ్,పండుగ హరీష్,ఖమ్మం పృథ్వి రాజ్,అన్నం నర్సయ్య, బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి






**ముస్తాబాద్, ఆగస్టు 21, ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ, దవాఖానకు వచ్చే రోగులకు సంబంధించిన అన్ని వైద్య పరీక్షలు.. వైద్యం ఇక్కడే అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్ మండలం పోత్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పీహెచ్ సీ)ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రక్త పరీక్షలు చేసే ల్యాబ్, ఫార్మసీ, వాక్సినేషన్ రూం, ఓపీ చెక్ చేసే గదిని, ఓపీ రిజిస్టర్ ను పరిశీలించి, రోజు ఎంత మంది రోగులు హాస్పిటల్ కు వస్తున్నారో డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదము ఉందని, వైద్యులు, సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని రకాల సీజనల్ జ్వరాలకు సంబంధించిన రక్తం పరీక్షలు ఇక్కడే చేయాలని, కావాల్సిన కిట్లు, పరికరాలు అందజేస్తామని తెలిపారు. కుక్క, కోతి దాడులతో వచ్చే వారి వివరాలు ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఇంకా ఏమైనా అవసరం ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం గూడెంలోని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్ తనిఖీ చేసి, రోజు ఎందరు రోగులు వస్తున్నారని? సీజనల్ వ్యాధుల వ్యాప్తి పై అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి సమీపంలోని అంగన్వాడీ కేంద్రానికి చేరుకొని, పిల్లల హాజరు రిజిస్టర్ ను, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు పరిశీలించారు.ఇక్కడ పోత్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు గీతాంజలి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామ సాయి మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్‌ను సందర్శించిన న్యాయమూర్తులు..




**ఇల్లంతకుంట, ఆగస్టు 2 ( మన వార్త ప్రతినిధి )**
సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా హుజురాబాద్ కు చెందిన న్యాయమూర్తులు శ్రీమతి అలేఖ్య మరియు పద్మ సాయి మరియు జి. స్వాతి ఇల్లంతకుంట శ్రీ రామ సాయి మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్- (వృద్ధాశ్రమాన్ని) ఇల్లంతకుంట ఆశ్రమాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు , బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి అలేఖ్య మాట్లాడుతూ సమాజంలో నేడు ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయని, న్యూక్లియర్ ఫ్యామిలీస్ గా మారడంతో వృద్ధుల భవిష్యత్తు అగమ్య గోచారం అవుతుందని దీనిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. వృద్ధుల సంక్షేమం కోసం వృద్ధుల హక్కుల రక్షణ కోసం ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేసిందని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు జరిగిన ఆర్డి.ఓ.ను గాని కోర్టులను గాని సంప్రదించవచ్చని కోర్టు ఆధ్వర్యంలో లీగల్ ఏడ్ సర్వీస్ ఉచితంగా న్యాయ సహాయాన్ని అందిస్తుందని ఆమె వివరించారు. వృద్ధులకు శారీరకంగా ఆరోగ్యంతో పాటు మానసికమైనటు వంటి ఉల్లాసం కలిగించే విధంగా చూడాలని వారు అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులందరితో ముచ్చటించారు. వారి బాగోవులను తెలుసుకున్నారు. ఆశ్రమ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ గౌరవ అధ్యక్షులు బచ్చు భాస్కర్, మరియు అధ్యక్షులు ఎలిమిళ్ళ రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బచ్చు శివకుమార్, డైరెక్టర్లు మల్లికార్జున్, కే. గణపతి రెడ్డి, బచ్చు తిరుపతి, బచ్చు సురేష్ పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో వైద్యులు నిరసన..

**జమ్మికుంట, ఆగస్టు 21( మన వార్త ప్రతినిధి):**
కోల్ కత్తా లో వైద్య విద్యార్థి పై జరిగిన ఘటనకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని గ్లోబల్ బ్లాక్ డే దేశ వ్యాప్త నిరసనలో భాగంగా జమ్మికుంట లో వైద్యులు నిరసన తెలిపారు.గ్లోబల్ బ్లాక్ డే సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజూరాబాద్ , జమ్మికుంట అధ్యక్ష, కార్యదర్శుల సూచనల మేరకు జమ్మికుంట,హుజూరాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు బుదవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కోల్ కత్తా వైద్య విద్యార్థి పై జరిగిన ఘటనకు సంబందించిన కేసు విచారణ త్వరగా పూర్తి చేసి దోషులను కఠినంగా శిక్షించాలని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా వైద్యుల రక్షణకు బలమైన కేంద్ర చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అంకం సుధాకర్,డాక్టర్ ఊడుగుల సురేష్, వైద్యులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ నిర్వహించిన ఎస్సై...



**శంకరపట్నం,ఆగస్టు 21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం ఎస్సై కొత్తపల్లి రవి తమ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనం యొక్క రికార్డులను కచ్చితంగా తమ వెంట తెచ్చుకోవాలని వాహనదారులకు సూచించారు.అలాకాకుండా వాహన చట్టాలను అతిక్రమించిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆయన వెంట ఏఎస్ఐ సుధాకర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.